## ఘనంగా శ్రీ రామదాసు జయంతి



విశాఖపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

సాగర్ నగర్ శ్రీ మోగదారమ్మ శ్రీమహాలక్ష్మి పద్మాలయం ప్రాంగణంలో ఆలయ వ్యవస్థాపకులు ఆచార్య సూరపనేని లక్ష్మీ ప్రసాద్ సహకారంతో మౌనిక పబ్లికేషన్స్ వ్యవస్థాపకులు డి.శివకుమార్ సారధ్యంలో శ్రీ రామదాసు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ వాగ్గేయకార వైభవానికి ప్రతీకగా శ్రీరామదాసు నిలిచారని పేర్కొన్నారు. భద్రాచలంలో సీతాసమేతుడైన శ్రీరామచంద్రమూర్తికి ఆలయాన్ని నిర్మించడానికి తన పరిపూర్ణ మైన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. సభానంతరం మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాధాన్యతని స్తున్న గత కొన్ని సంవత్సరాలుగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేస్తున్న చిన్నారులకు ప్రశంసాపత్రాలను అందజేసి కృతజ్ఞతలు తెలియజేయడమైనది. సన్నిధిలో గల కళావేదికపై శ్రీరామదాసు కీర్తనలకు చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి ప్రశంసలు అందుకున్నారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మౌనిక పబ్లికేషన్స్ అధినేత డి.శివకుమార్, వి.రవి, ఏ.హేమరాను కుమార్, నాట్య గురువులు మౌనిక పట్నాయక్, రాజకుమారి, రాజేశ్వరి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ మహిళా పోలీస్ స్టేషన్‌కు కొత్త ఏసీపీగా సి.హెచ్.అంబేడ్కర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ మహిళా పోలీస్ స్టేషన్‌కు కొత్త అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)గా సి.హెచ్. అంబేడ్కర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ పదవిలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీగా సి.హెచ్. వివేకానంద బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ఆయన బదిలీ కావడంతో ఆ స్థానంలో పాపారావును ప్రభుత్వం నియమించింది. కొంతకాలం విధులు నిర్వర్తించిన పాపారావు కూడా బదిలీ కావడంతో, నార్త్ ఏసీపీ అప్పలరాజు ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. తాజాగా ప్రభుత్వం పూర్తి స్థాయి నియామకం చేస్తూ సి.హెచ్. అంబేడ్కర్‌ను మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీగా నియమించింది. మహిళల భద్రత, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అధికారులు తెలిపారు. కొత్త ఏసీపీ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో మహిళా పోలీస్ స్టేషన్ పరిధిలో పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మధురవాడ ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా పిల్లా వెంకటవిజయభాస్కర్ కుమార్ ఏకగ్రీవ ఎంపిక

మధురవాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మధురవాడ వుడా రోడ్డులోని బృందావనం అపార్ట్ మెంట్‌లో ఆదివారం జరిగిన 'మధుర వాడ ఫ్రెండ్స్ అసోసియేషన్' ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పిల్లా వెంకట విజయ భాస్కర్ కుమార్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా కే. మోహన్ రెడ్డి, కార్యదర్శిగా మురళీకృష్ణ, కోశాధికారిగా పి.రంగబాబు, జాయింట్ సెక్రెటరీగా ఐ.ఎస్.పి. ఠాగూర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా దల్లి రాజేష్, హరీష్, రమేష్, డేవిడ్ రాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విజయభాస్కర్ కుమార్ మాట్లాడుతూ నేటి ఉరుకులు పరుగుల యాంత్రిక జీవనంలో ప్రతి ఒక్కరికీ మానసిక ఉల్లాసం, ఆటవిడుపు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అందుకే తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలోనే చెస్, క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్‌తో పాటు షటిల్ వంటి క్రీడలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడిం చారు. కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో కూడిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అసోసియేషన్‌ను మరింత విస్తరింపజేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అసోసియేషన్ కార్యక్రమాల వివరాల కోసం 94400 90136 నంబరును సంప్రదించాలని కోరారు.

## డా.చరపాక నాగార్జున రాజుకు 'అన్నదాన వైభవ రత్న' పురస్కారం

గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త



ప్రముఖ సామాజిక కార్యకర్త, శ్రీ మణికంఠ సేవ పీఠం నిర్వాహకులు డాక్టర్ చరపాక నాగార్జున రాజుకు ప్రతిష్టాత్మకమైన 'అన్నదాన వైభవ రత్న' పురస్కారం లభించింది. ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సీవీ రామన్ అకాడమీ (సామాజిక,సంస్కృతిక సేవా సంస్థ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే శ్రీ అంబికా కృష్ణ, స్వయంభూ సాలగ్రామ శ్వేతార్క గణపతి సహిత శ్రీ చాముండేశ్వరి అనుగ్రహ పీఠాధిపతులు బ్రహ్మశ్రీ డా. శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షిలు పాల్గొని అవార్డులు అందజేశారు. గత 23 ఏళ్లుగా శ్రీ మణి కంఠ జ్యోతి భక్త సేవా సంఘం ద్వారా, గత మూడేళ్లుగా సేవా పీఠం ద్వారా నాగార్జున రాజు అలుపెరుగని సేవా యజ్ఞాన్ని కొనసాగిస్తున్నారు. హైందవ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణతో పాటు, నిరంతర అన్నదాన కార్యక్రమాల ద్వారా ఆయన చేస్తున్న కృషీవలుడి సేవలను గుర్తిస్తూ అకాడమీ ఈ గౌరవాన్ని ప్రకటించింది. ఆయనకు సువర్ణ కంకణం, బంగారు పతకం అందజేయడంతో పాటు శాలువా, పూల కిరీటంతో ఘనంగా సత్కరించనున్నారు. గాజువాక ప్రాంతానికి చెందిన నాగార్జున రాజుకు ఈ అరుదైన పురస్కారం దక్కడం పట్ల పలు భక్త బృందాలు, కుటుంబ సభ్యులు,స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏపీ ఐఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెప్పల సాంబశివరావు ఎన్నిక



గాజువాక,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడిగా జి.సంజీవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మంత్రి రాజశేఖర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెప్పల సాంబశివరావు ఎన్నికయ్యారు. కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని ఈ సందర్భంగా సాంబశివరావు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రౌడీషీటర్‌పై కత్తితో దాడి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగరంలోని జగదాంబ జంక్షన్ సమీపంలో శనివారం రాత్రి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓ మద్యం దుకాణం వద్ద ఆటో డ్రైవర్, రౌడీషీటర్ మధ్య జరిగిన వాగ్వాదం దాడికి దారితీసింది. పోలీసుల వివరాల ప్రకారం.. రౌడీషీటర్ అప్పలరాజు, ఆటో డ్రైవర్ మధ్య ఏదో విషయంపై తలెత్తిన వివాదం క్రమంగా తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో ఆగ్రహించిన ఆటో డ్రైవర్ కత్తితో అప్పలరాజుపై దాడి చేశాడు. దాడిలో ఆయన కడుపు భాగంలో గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సిఐ దివాకర్ యాదవ్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన అప్పలరాజును చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనకు గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## క్రికెటర్ శేఖర్‌కు రూ.3 లక్షల సాయం

గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ క్రికెటర్, గాజువాక గ్రీన్స్ మాజీ క్రీడాకారుడు శేఖర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3 లక్షల చెక్కును ఆదివారం అందజేశారు. జింక్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ సాయాన్ని పంపిణీ చేశారు. సీనియర్ క్రికెటర్ల చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వీడీసీఏ ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, సీనియర్ క్రీడాకారులు వై.వి. సాయికుమార్, నూకరాజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు నో- భవిష్యత్తుకు ఎస్"

### జంగాలపాలెంలో యువతతో పెందుర్తి సీఐ సతీష్ కుమార్ సమావేశం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మత్తు పదార్థాలపై యువత అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచించారు. జంగాలపాలెం గ్రామంలో ఆదివారం ఆయన గ్రామ విజిట్ నిర్వహించారు. హెలిప్యాడ్ గ్రౌండ్ వద్ద గ్రామ యువతతో సమావేశమై గ్రామ పరిస్థితులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, భద్రతా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, రవాణా చేయడం చట్టపరంగా తీవ్రమైన నేరమని వివరించారు. అలాంటి కేసుల్లో ఇరుక్కుంటే చదువు, ఉద్యోగం, విదేశీ అవకాశాలు వంటి భవిష్యత్ లక్ష్యాలు దెబ్బతింటాయని స్పష్టం చేశారు.గ్రామంలో లేదా పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మత్తు పదార్థాలకు సంబంధించిన అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో పోలీసులు తీసుకుంటున్న కఠిన చర్యలను గ్రామస్తులు, యువత అభినందించారు. పోలీసులకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. మీ భవిష్యత్తును రక్షించుకోండని ఇన్స్పెక్టర్ పిలుపునిచ్చారు.

## భారత్ సాంకేతిక రంగ అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది

మాధవధార, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఆదేశాలు మేరకు ఆదివారం 50వ వార్డు మాధవధారలో విశాఖ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షులు బగాది శ్యామలా మూర్తి ఇంట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 131వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా పలువురు బీజేపీ నేతలు ఈ వీక్షించారు. ప్రధానమంత్రి సందేశాలు దేశ అభివృద్ధి, యువత ప్రోత్సాహం, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అంశాలపై ప్రజలకు ప్రేరణనిచ్చే విధంగా ఉన్నాయని శ్యామల పేర్కొన్నారు. భారత్ సాంకేతిక రంగ అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. నరేంద్ర మోదీ మార్గదర్శకాలు ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. మాధవధర మండల బీజేపీ అధ్యక్షులు సత్తారు రామకృష్ణ, 50వ వార్డు బీజేపీ అధ్యక్షులు కూన వెంకటరావు, నాయకులు ఉన్నారు.

## 23న అనంతపద్మనాభస్వామి పెళ్లిరాట ఉత్సవం



పద్మనాభం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

పద్మనాభం పుణ్యక్షేత్రంలో ఈనెల 26 నుండి జరగనున్న అనంత పద్మనాభస్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా అనంతుని పెళ్లిరాట ఉత్సవం ఈనెల 23న నిర్వహించ నున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎల్ఎన్ రాజు చెప్పారు. పూర్వం సాంప్రదా య ప్రకారం అనంతుని గిరిదిగువన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయ గాలిగోపురం వద్ద ఉదయం పది గంటలకు స్వామివారి పెళ్లిరాట ఉత్సవం జరగనున్నట్లు ఆయన అన్నారు. ఈ ఉత్సవంకి సంబందించి ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

## గుడిలోవలో త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం

ఆనందపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని గుడిలోవలో ఉన్న విజ్ఞాన విహార్ అనుబంధ సంస్థ భారతీ కళా విహార్ లో ఆదివారం 179 వ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంగేయుల పద్మాక్షి అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని జరిపించారు. దీప ప్రజ్వలన అనంతరం త్యాగరాజ స్వామి వారి అష్టోత్తర పూజ నిర్వహించారు. అనంతరం విజ్ఞాన విహార, శ్రీ సరస్వతి విద్యా విహార పాఠశాలల మృదంగం, గాత్ర ఉపాధ్యాయులచే పంచ రత్న సేవ చేసి, త్యాగరాజ స్వామి కీర్తనలు ఆలపించారు. ఆవాస విద్యాలయం ప్రధానాచార్యులు ఎన్. సాయిబ్రహ్మజి రావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## జనసేన ఉద్యమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ఆనందపురం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీలో గుర్తింపు ఉంటుందని క్రియా శీలక సభ్యత్వం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆనందపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు పిలుపునిచ్చారు. ఆదివారం ఆనందపురం మండలం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమ్మిన అప్పలరాజు మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని ఎవరు అధైర్య పడవద్దని చెప్పారు. ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న ఉద్యమి, సాదక్ కార్యక్రమాలు ద్వారా ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు కావాలని తద్వారా జనసేన పార్టీకి బలం చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, శివకృష్ణ, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, ఏఎంసి డైరెక్టర్ కుప్పా రామలక్ష్మి, మండల ఐటీ కో-ఆర్డినేటర్ తాడివాడ ప్రశాంత్, వివిధ పంచాయతీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి నివాళులు అర్పించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



తెలుగు నేల గర్వించదగ్గ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడ లాడించిన వీరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 1846 సంవత్సరంలో జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన తొలి వీరులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకరని పేర్కొన్నారు. యువత దేశభక్తి, త్యాగం, నిబద్ధత వంటి విలువలను అలవర్చుకోవాలని, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని సీపీ తెలిపారు

## జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో బి.హెచ్.పి.వి. వాకర్ల హవా

గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త



ఇటీవల జరిగిన 45వ ఆల్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బి.హెచ్.పి.వి. వాకర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పతకాల పంట పండించారు. క్రీడాకారులు గంతకూరి సీతారాం (2 స్వర్ణ, 2 రజత), రామారావు (1 స్వర్ణ, 1 రజత) పతకాలు సాధించగా, ఇ వి ఎస్.ఆర్.కె. చైతన్య 5 కి.మీ. రేస్ వాక్‌లో రజతం గెలుచుకున్నారు. అలాగే బాపట్ల జాతీయ యోగా పోటీల్లో జి. అఖిల్ సూర్యతేజ కాంస్యం సాధించారు. విజేతలను కార్పొరేటర్లు పల్లా శ్రీను, ఉరుకూటి రామచంద్రరావు, అసోసియేషన్ సెక్రటరీ కె.తేజభాస్కరరావు, సంద్రాన నూకరాజు, ఉరుకూటి బాబూరావు తదితరులు ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

## విశాఖలో కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై 41 కేసులు నమోదు

మాధవధాం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

విశాఖలో 10 రోజులుగా రవాణా శాఖ అధికారులు కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై 41 కేసులు నమోదు చేసినట్టు ఉప రవాణా కమిషనర్ ఆర్‌సి.హెచ్.శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై తనిఖీ డ్రైవ్ నిర్వహించి అనుమతులు లేకుండా నడపడం, పర్మిట్ నిబంధనలు ఉల్లంఘించడం, పన్నులు చెల్లించకపోవడం, ఇతర మోటారు వాహన చట్ట ఉల్లంఘనలపై కేసులు వంటివి గుర్తించారు. నిబంధనలు ఉల్లంగించిన 41 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.3,52,870 చలానా విధించారు.ప్రజల భద్రత దృష్ట్యా, చట్టాల అమలు కోసం ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని ఆర్‌సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు.

## జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ, ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్, పెందుర్తి, గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్)కార్యక్రమం" సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## చంద్ర గ్రహణం కారణంగా మార్చి 3న అనంత పద్మనాభస్వామి ఆలయం మూసివేత

పద్మనాభం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో వేంచేయున్న అనంత పద్మనాభస్వామి, కుంతీమాధవస్వామి ఆలయాలు చంద్ర గ్రహణం కారణంగా మార్చి మూడవ తేదీన మూసి వేయనున్నట్లు ఆలయ ఈఒపిఎల్ఎన్ రాజు చెప్పారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం పన్నెండు గంటల నుండి రాత్రి వరకు స్వామివార్ల దర్శినాలు నిలిపివేస్తారని అన్నారు. ఈ విషయాన్ని భక్తులు గ్రహించాలని కోరారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



### - త్రీ టౌన్ సీఐ పైడయ్య హెచ్చరిక

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రౌడీషీటర్లు చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ పైడయ్య ఆదివారం హెచ్చరించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆయన రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పైడయ్య రౌడీషీటర్లను కట్టుబడి, సమాజానికి హాని చేయకుండా సత్ప్రవర్తనతో జీవించమని సూచించారు. అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రతి రౌడీషీటర్ పై పోలీసు నిఘా కొనసాగుతోందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఏ విధమైన ఉపేక్షా లేదని ఆయన హెచ్చరించారు. రౌడీషీటర్లకు ప్రత్యేక ఆదేశాలుగా, స్టేషన్‌లో సంతకాలు తప్పనిసరిగా చేయడం, బయట ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు స్టేషన్ అధికారి అనుమతి తీసుకోవడం, ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించినప్పుడు వెంటనే అదుపులోకి తీసుకోవడం, బైండోవర్ ప్రక్రియ కొనసాగించడం వంటి సూచనలు ఇచ్చారు. కౌన్సెలింగ్‌లో భాగంగా, రౌడీషీటర్లకు మంచి భవిష్యత్తు కోసం మార్పు అవసరాన్ని వివరించారు. సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తులుగా మారేందుకు పోలీస్ సహకారంతో ప్రయత్నించమని, చట్టానికి లోబడి జీవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గంటల్లోనే రౌడీషీటర్ అరెస్ట్

### - ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్‌కు ప్రశంసలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



మహరాణిపేట పోలీసులు మరోసారి తమ తక్షణ స్పందనకు మంచి ఉదాహరణగా నిలిచారు. జగదాంబ జంక్షన్ సమీపంలోని ఓ మద్యం దుకాణం వద్ద ఆటో డ్రైవర్, రౌడీషీటర్ మధ్య శనివారం రాత్రి తలెత్తిన ఘర్షణలో, రౌడీషీటర్ అప్పలరాజుపై ఆటో డ్రైవర్ కత్తితో దాడి చేసిన సంఘటనలో ఎమ్మార్పేట పోలీసులు స్మార్ట్‌గా వ్యవహరించారు.సమాచారం అందుకున్న వెంటనే సీఐ దివాకర్ యాదవ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన అప్పలరాజును వెంటనే ఆసుపత్రికి తరలించారు. పరారీలో ఉన్న నిందితుడిని గంటల వ్యవధిలో అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం సిఐ దివాకర్ యాదవ్‌కు అతని సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. స్థానికులు, అధికారులు ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్ కృషిని ప్రశంసించారు.

## విశాఖ తొలి మేయర్ ఎన్.ఎస్.ఎన్. రెడ్డికి ఘన నివాళి



గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థ ప్రథమ మేయర్, మాజీ ఎమ్మెల్యే ఎన్.ఎస్.ఎన్. రెడ్డి 96వ జయంతి వేడుకల ను ఆదివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లాలో భారతీయ జనతా పార్టీకి తొలి మేయర్ పదవిని అందించి, నగర అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన చరిత్ర ఎన్.ఎస్.ఎన్. రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని, విశాఖలో మళ్ళీ అటువంటి స్వర్ణయుగం రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ములకలపల్లి ప్రకాష్, గూటూరు శంకరరావు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ కార్యకర్తలు దేశ ప్రతిష్టను దిగజార్చారు

గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త



విశాఖ జివిఎంసి ఎదురుగా మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కూటమి నాయకుల ఆధ్వర్యంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధ నగ్నంగా నిరసన చేసినదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాహుల్ గాంధీ డౌన్ డౌన్ కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నిరసన వ్యక్తం చేసారు. దేశ ప్రతిష్టను దిగజార్చేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,బిజేపి ఫ్లోర్ లీడర్ విశాఖ నార్త్ శాసనసభ్యులు విష్ణు కుమార్ రాజు టిడిపి జిల్లా అధ్యక్షులు పట్టాభి, బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, గూటూరు శంకరరావు ,సిరసపల్లి నూకరాజు, ములకలపల్లి ప్రకాష్, దాడి రమేష్, ఆర్పి సింగ్, పటేల్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి ప్రధాని 'మన్ కీ బాత్' వీక్షణం



గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోదీ 131వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ఆదివారం దయాళ్‌నగర్‌లోని ఎస్సీ మహిళా హాస్టల్ విద్యార్థులతో కలిసి భాజపా నాయకులు వీక్షించారు. గాజువాక నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్యఅతిథి గా పాల్గొని, క్విజ్ పోటీల్లో ప్రతిభ చాటిన 200 మంది విద్యార్థుల ను ఉచితంగా ఢిల్లీ, ముంబయిలోని ఐఐటీ, ఐఐఎంల సందర్శనకు తీసుకెళ్తామని వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి ప్రకాష్, గనిరెడ్డి రాకేష్, నాదెళ్ల జ్యోతి, పేర్ల సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## సీపీ శంఖబ్రత బాగ్చి స్పందన

### ప్రయాణికురాలికి న్యాయం -సీసీటీవీ సహాయంతో నిందితుడు అరెస్ట్

### విలువైన బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరం నుంచి ఆగ్రాకు రైలులో ప్రయాణిస్తున్న ఓ మహిళ తన 200 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.12,500 నగదు ఉన్న బ్యాగును విశాఖ రైల్వే స్టేషన్‌లో పోగొట్టుకున్నట్లు నగర పోలీసు కమిషనర్‌కు ఫోన్ చేసి సహాయం కోరగా, సత్వర స్పందనతో కేసు ఛేదించారు.బాధితురాలు ఉదయం నగర పోలీసు కమిషనర్ అందుబాటు లో ఉంచిన 7995095799 నంబరుకు ఫోన్ చేసి సహాయం అభ్యర్థించారు. అప్పటికే రైలు నగర పరిధి దాటి ప్రయాణి స్తుండటంతో, విషయం వెంటనే రైల్వే రక్షక దళం (ఆర్పిఎఫ్) అధికారులకు సీపీ శంఖబ్రత బాగ్చి తెలియ జేశారు. ఆర్‌పీఎఫ్ అధికారులు వెంటనే విచారణ ప్రారంభించి, స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. ఫుటేజీ ఆధారంగా నిందితుడు హర్యానాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.అతడిని అదుపులోకి తీసుకుని, దొంగిలించిన విలువైన బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. తన పరిధి కాకపోయినా స్పందించి ఆర్‌పీఎఫ్‌కు సమాచారం అందించడంతో కేసు వేగంగా పరిష్కారమైందని అధికారులు తెలిపారు. సహాయం అందించిన నగర పోలీసు కమిషనర్‌కు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘటనతో అత్యవసర సమయాల్లో పోలీసుల హెల్ప్‌లైన్‌ను సంప్రదించడం ద్వారా వేగవంతమైన సహాయం పొందవచ్చని అధికారులు సూచించారు.

## సింహాచలం, విజయనగరం రోడ్డులో నత్తనడకగా సాగుతున్న కల్వర్టుల నిర్మాణాలు



పద్మనాభం,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల గుండా ఉన్న విజయ నగరం, సింహా చలం రోడ్డులో రెడ్డిపల్లి గ్రామానికి శాంతినికేతన్‌కి మధ్య నిర్మిస్తున్న కల్వర్టుల నిర్మాణం నత్తనడకగా సాగు తున్నా యి. దీంతో వాహనదారులకి ట్రాఫిక్ అంత రాయం ఏర్పడుతుంది. సకాలంలో గమ్యాన్ని చేరుకోలేక పోతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు పట్టించుకోకపోవడంతో కల్వర్టుల నిర్మా ణాలలో జాప్యం జరుగుతుందని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా వాహనాలు రద్దీగా తిరుగుతున్న ఈరోడ్డు కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.




# పాడేరు నియోజవర్గ ప్రొటోకాల్ ఎమ్మెల్సీగా కావలి గ్రీష్మ నియామకం

**పాడేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

అల్లూరిసీతారా మరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రొటోకాల్ ఎమ్మెల్సీ గా కావలి గ్రీష్మను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం ఇటీవల ఎమ్మెల్సీ లకు కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్సీ కావలి గ్రీష్మకు పాడేరు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. ఇక నుంచి పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగా ఏ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు నిర్వహించినా ప్రొటోకాల్ ఎమ్మెల్సీ గా గ్రీష్మకు సంబంధిత అధికారులు ఆహ్వానించనున్నారు. దీంతో నియోజక వర్గంలో ఏ ప్రభుత్వ పథకాలు ప్రారంభోత్స వాలు. వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన కార్యక్రమాలు. కూటమి ప్రభుత్వంచేపట్టే అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ పాల్గొననున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ రాజకీయ నేపథ్యం ఈ విధంగా ఉంది. శ్రీకా కుళం జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా, అసెంబ్లీ స్పీకర్ గా గుర్తింపు పొందిన ప్రతిభాభారతి కుమార్తె గ్రీష్మ. 2014లో తెలుగుదేశం పార్టీ గెలిచినా తర్వాత టీడీపీలో గ్రీష్మ క్రియాశీలంగా వ్యవహరిస్తూ వస్తు న్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పక్ష



పార్టీ సభ్యురాలుగా వైసీపీ ప్రభుత్వంపై పదునై నవిరుచుకు పడుతూ విమర్శించడం. .అలాగే టిడిపి మహానాడు వేదిక నుంచి వైసీపీ నాయకులను తొడగొట్టి సవాల్ చేయడం ఐతే ఆసమయంలో గ్రీష్మ వాడిన అభ్యం తరకర భాషపై విమర్శలు వచ్చినా నాటి నుంచి టిడిపి ఫైర్ బ్రాండ్ గా గ్రీష్మగుర్తింపు పొందారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి విడతలోనే రాష్ట్ర మహిళా ఆర్థిక సంస్థ చైర్మన్‌గా గ్రీష్మ నియమితులు అయ్యారు. గతంలో సిఎంఒలో కమ్యూనికేషన్ వ్యవహారాలు పర్య వేక్షించారు. గ్రీష్మ తాత కొత్తపల్లి పున్నయ్య గతంలో హైకోర్టు న్యాయమూర్తిగా ఎమ్మెల్యేగా పని చేశారు. ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ పాడేరు అసెంబ్లీ నియోజక వర్గ ప్రోటో ఎమ్మెల్సీ గా నియామకం కావడం చర్చానీఅంశంగా మారింది.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం : రెండు పూరిళ్ళు దగ్ధం

**వి.ఆర్.పురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మొద్దులగూడెం (తోటపల్లి) గ్రామంలో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సోడె. శరత్ కుమార్, సోడె. సరోజిని అనే ఇద్దరు గిరిజనుల పూరి ఇళ్లు అగ్నికి పూర్తిగా ఆహుతి అయ్యాయి. ప్రమాదాన్ని పసిగట్టిన స్థానికులు మంటలు చుట్టు ప్రక్కల ఇళ్లకు వ్యాపించకుండా నియంత్రించటంతో, ఘోర ప్రమాదం తప్పినట్లు అయ్యింది. ఈ ప్రమాదంలో బాధితుల ఇళ్లలోని ధాన్యం, గృహ అలంకరణ పరికరాలు, మొత్తం కాలి బూడిదయ్యాయి. బాదితులకు కట్టు బట్టలు మినహా ఏమి మిగలలేదు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి వెళ్ళి పంచనామ నిర్వహించారు. ఆస్తి నష్టం ప్రాథమిక అంచనా వేశారు. ప్రభుత్వం తరుపున బాధితులకు తక్షణ సహాయం అందజేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులను పరామర్శించారు.

## అగ్నికి ఆహుతైన జీడిమామిడి తోట - రెండు ఎకరాల జీవనాధారం భస్మం

**అడ్డతీగల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



పోలవరం జిల్లాలోని పోలవరం జిల్లా అడ్డతీగల మండలం పరిధిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఓ గిరిజన కుటుంబాన్ని ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతీసింది. భీముడు పాకలు పంచాయతీకి చెందిన పింజరికొండ గ్రామంలో రెండు ఎకరాల జీడిమామిడి తోట అగ్నికి ఆహుతైన ఘటన స్థానికులను కలచివేసింది. గ్రామానికి చెందిన మొర్రం అబ్బాయి దొర. కామమ్మ దంపతులు జీవనాధారంగా సాగుచేస్తున్న ఈ తోట ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో మంటల్లో కాలి భస్మమైంది. సంఘటన సమయానికి అబ్బాయి దొర మేకల కాపుకు వెళ్లగా, కామమ్మ పక్క గ్రామానికి కూలి పనులకు వెళ్లినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తోటలో మంటలు ఎలా చెలరేగాయన్నది స్పష్టంగా తెలియరాలేదు. అయితే పొలాల మధ్య ఎండిపోయిన ఆకులు, పొదలు ఎక్కువగా ఉండటం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు రెండు ఎకరాల్లో విస్తరించిన జీడిమామిడి తోట పూర్తిగా దగ్ధమవడంతో కుటుంబం ఒక్కసారిగా ఆదాయ వనరును కోల్పోయింది. ఈ తోటే మా కుటుంబానికి అన్నపూర్ణ. సంవత్సరానికి వచ్చే పంటపై అప్పులు తీర్చుకుంటాం, పిల్లల చదువులు నెట్టుకొస్తాం. ఇప్పుడు మాకు ఏ దిక్కు లేదు అంటూ అబ్బాయి దొర ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతీ సోమవారం శివాలయం వద్ద అన్న సమారాధన

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో శతాబ్దికి పైగా చరిత్ర గల పవిత్ర శైవక్షేత్రం శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద ప్రతీ సోమవారం భక్తులు సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. అన్నసంతర్పణ చేయనున్న భక్తులకు వారి గోత్రనామాలతో శివాలయంలో పూజలను చేయించడం జరుగుతుందని కమిటీ అన్నారు. భక్తులు ముందుగా పేర్లు వ్రాయించుకోవాలన్నారు. ఫిబ్రవరి 24 తేదీ సోమవారం ఉపాధ్యాయులు అడపా కామేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నసమారాధన జరుగుతుందని అన్నారు. ప్రతీ సోమవారం ఆలయంలో అభిషేకాలు జరుగుతాయని కమిటీ తెలియజేస్తున్నారు. అన్న సమారాధన చేసి పరమేశ్వరుని ఆశీర్వాదములను పొందాలని కమిటీ కోరుతున్నారు.

## ఆర్అండ్‌బి నూతన రోడ్డులో ఏర్పాటు చేసిన బోర్డులు మూనాళ్ళ ముచ్చటేనా..

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం నుండి వైకుంఠపురం వరకూ ఆర్ అండ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 2 కోట్లు వ్యయంతో వేసిన బి. టి. రహదారి పనుల్లో అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ప్రమాదకర మలుపులు వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు పడిపోయాయి. ఇదే తరహాలో ఒకో చోట రంగులు మరొక చోట వంతెనకు రంగులు వేయలేదు. బోర్నగూడెం గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలకు 100 మీటర్లు దూరంలో వాగుపై ఈ ఇనుప వంతెన ఉంది. బోర్నగూడెం గ్రామం దాటిన తరువాత వైకుంటపురం మధ్యలో ఉన్న వంతెనకు రంగులను వేశారు. చెరుకుంపాలెం నుండి వేసిన ఈ బిటి రహదారిలో ఎక్కడా ప్రయాణికులకు గమ్యం తెలిపే కిలోమీటర్లు రాళ్ళను ఏర్పాటు చేయలేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అప్పుడు ఏర్పాటు చేసిన కిలోమీటర్లు రాళ్లు ఉన్నా వాటి స్థానంలో కనీసం నూతన రాళ్ళను ఏర్పాటు పట్ల పట్టించు కోలేదు. కోట్ల రూపాయలు పనుల్లో కనీసం పర్యవేక్షణ లోపించిందని గిరిజన ప్రజలు ఆరోపిస్తున్నారు.

## అరకులోయలో ఘనంగా యల్లారమ్మ తల్లి పండగ

**అరకులోయ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**



అరకులోయ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ యల్లారమ్మ తల్లి పండగ ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు ఘనంగా జరగనున్న అమ్మవారి ఉత్స వాలు ఆదివారం వైభవోపేతంగా ప్రారంభమ య్యాయి. ఆలయం వద్ద భక్తురాలు శాంతమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉత్స వాల్లో భాగంగా మొదటిరోజు తొలెల్లు పండగ ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా భక్తురాలు శాంతమ్మ మాట్లాడుతూ అమ్మవారి పండగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా శ్రీ ఎల్లారమ్మ తల్లి పండగను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పండగలో భాగంగా 2 వ రోజు సోమవారం నాడు అమ్మవారి సంబరం, ఘటాల ఊరేగింపు, అన్న సమారాధన కార్యక్రమాలు ఉంటాయని, మూడవ రోజు అణుపు కార్యక్రమం వైభవంగా జరుగుతుందని భక్తురాలు శాంతమ్మ తెలియజేశారు. శ్రీ ఎల్లారమ్మ తల్లి అమ్మవారి ఉత్స వాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆమె కోరారు. కాగా మూడు రోజులపాటు ఘనంగా జరిగే అమ్మవారి ఉత్స వాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా నలుమూలల నుండే కాకుండా మైదాన ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో అరకులోకి చేరుకొని అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా మారింది.

## ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.. చీఫ్ సూపరింటెండెంట్ షీలా

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



సోమవారం నుండి రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల పరీక్ష కేంద్రం జరిగే ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని చీఫ్ సూపరింటెండెంట్ షీలా తెలిపారు. ప్రథమ సంవత్సర తెలుగు పరీక్షను 391 మంది విద్యార్థినీ, విద్యార్థులు వ్రాయనున్నారని అన్నారు. గురుకుల కళాశాల నుండి 119 మంది, ప్రభుత్వ కళాశాల 199 మంది, జిల్లా పరిషత్ ప్లస్ టు నుండి 65 మంది, సప్లమెంటరీ 8 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉందన్నారు. 15 గదుల్లో పరీక్షలను 391 మంది విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, వైద్య శిభిరంను ఏర్పాటు జరిగిందన్నారు. 21 సీసీ కెమెరాలు, 15 మంది ఇన్విజి లేటర్లు, అదనంగా ఒకరు ఉంటారని అన్నారు. పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తారని అన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటున్న కారణంగా పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రానికి 100 మీటర్లు దూరం వరకూ ఎవరూ ఉండరాదని అన్నారు. డిపార్టుమెంటల్ ఆఫీసర్ కూడా విధులను నిర్వహిస్తారన్నారు.

## వైకాపా మండల మహిళ అధ్యక్షులు సుశీలను పరామర్శించిన భాగ్యలక్ష్మీ

**- అధికారుల నిర్లక్ష్యంతోనే హైవే ప్రమాదాలు అంటూ భాగ్యలక్ష్మీ ఆగ్రహం**

**పాడేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**






జాతీయ రహదారి పాడేరు మండలం చింతలవీధి వద్ద బైకు ప్రమాదంలో గాయపడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు మండల మహిళా విభాగం అధ్యక్షులు కోడా సుశీల దంప తులను ఆ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆదివారం సాయంత్రం జిల్లా ఆస్పత్రిలో పరామర్శించి ఓదార్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుశీలని తన భర్త కామరాజుని పరామర్శిం చారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని అక్కడ వైద్యులకు సూచించారు. హైవే అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు: గిరిజన ప్రాంతంలో హైవే నిర్మాణం జరిగిన తర్వాత ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతూనే ఉన్న హైవే అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని సందర్భంగా భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. చింతల వీధిలో గతంలో భారీ ప్రమాదం జరిగినప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున జాగ్రత్తలు తీసుకోవాలంటే డిమాండ్ చేసిన అక్కడ ప్రజలు ఆ ప్రమాదంపై ధర్నాలు, ఉద్యమాలు చేసిన అధికారులు మాత్రం కనీసం స్పందించలేదన్నారు. ఇప్పుడు కూడా రోజూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఆ మాదిరిగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు మహిళా విభాగం మండల అధ్యక్షులు కోడా సుశీల గారు తన భర్తతో వస్తున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యారన్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే మరింత మంది ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయే అవకాశం కూడా ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నా సరే: గిరిజన ప్రాంతంలో అత్యంత వేగంగా వాహనాల నడుపుతుంది మైనర్లేనని ఆ విషయం పోలీస్ అధికారులకు తెలిసిన పట్టించుకోవడంలేదని భాగ్యలక్ష్మి విమర్శించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివాళ్లే అత్యంత వేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్న సరే వీటిని నివారించేందుకు పోలీసులు స్పెషల్ డ్రైవ్ లు నడపడం లేదని ఆమె నిలదీశారు. ఏ ప్రమాదం చూసుకున్న దాని వెనక మైనర్ల శాతమే ఎక్కువగా ఉంటున్న సరే అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లైసెన్స్ ఉన్నవాళ్లు మాత్రమే వాహనాలు నడపాలని నిబంధన మేరకు అధికారులు ఎక్కడకక్కడ చర్యలు తీసుకుంటే ఖచ్చితంగా ప్రమాదాల నివారించవచ్చని ఆమె అన్నారు. హైవేలో ఎక్కడా కూడా వాహన వేగానికి సంబంధించి బోర్డులు ఏర్పాటు చేయలేదన్నారు. హైవే అధికారులు పెట్రోలింగ్ చేయడంలో చూపని చొరవ నిర్మాణం పూర్తవకముందే టోల్ గేట్లు పెట్టడంలో చూపారని విమర్శించారు ప్రజలు ప్రమాదాలకు గురవుతుంటే వాళ్ళ ఆదాయం కోసం డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజల రక్షణ కోసం చర్యలు చేపట్లేదనీ భాగ్యలక్ష్మి అన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఏఎస్పి బొడ్డు హేమంత్

**చింతూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**




చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ ఆదివారం పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చ్ 23 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రం వద్ద చేసిన ఏర్పాట్లు గురించి కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. మాస్ కాపీయింగ్ జరక్కుండా చూడాలని కోరారు. పోలీస్ బందోబస్తుకు ఎంతమందిని పంపాలో అడిగి తెలుసుకున్నారు. పరీక్షల విధానంపై సూచనలు సలహాలు కళాశాల సిబ్బందికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీతో పాటు చింతూరు ఎస్సై రమేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివారం ఆసుపత్రుల్లో సేవలు శూన్యం..!


**గూడెం కొత్త వీధి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)**



గూడెం కొత్తవీధి మండలం పెదవలస ఆసుపత్రిలో వైద్యులు ఆదివారం అందుబాటులో ఉండక రోగులు ఇబ్బందికి గురి అవుతున్నారని స్థానిక గిరిజనులు తెలిపారు. ఆదివారం ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులు ఉన్నప్పటికీ వైద్యులు లేకపోవడంతో అత్యవసర సేవలకు ఆటంకం ఏర్పడుతుందని, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వస్తే రోగులు వెనుతిరిగాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. కనీసం ఒక్క వైద్యుడిని అయినా అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు: పకడ్బందీగా ఏర్పాట్లు

**పాడేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు వద్ద కట్టుదిట్టమైన ఏర్పాటు పార్టీ చేశామని జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సొంటెన బీమశంకరరావు పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరీక్షలు జరగనున్నాయన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో వైద్య సేవలు, తాగు నీరు మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 7,346 మందిలో ఒకేషనల్ పరీక్షలకు 1204 మంది, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్ష లకు 6,747 మందికి గాను ఒకేషనల్ పరీక్షలకు 1,082 మంది కలిపి మొత్తం 14,093 మంది పరీక్షలకు విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. సార్వత్రిక విద్యా విధానంలో( ఓపెన్ స్కూల్) 1190 మంది విద్యార్థులు హాజరు కానున్నారు ఉమ్మడి జిల్లాలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాలు వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల విద్యార్థులు చేరుకోవాలని ఆయన స్పష్టం చేసారు. పరీక్ష సమయంలో పరీక్షలకు విఘాతం కలిగించేదుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అల్లూరి జిల్లా పోలవరం జిల్లాలో ఇంటర్ పరీక్షా కేంద్రాలు 26 కేంద్రాలు ఏర్పాటు చేశామని అల్లూరి జిల్లాలో 16 పరీక్షాకేంద్రాలు, పోలవరం జిల్లాలో 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 26 పరీక్షా కేంద్రాలకు 36 చీఫ్ సూపరిండెంట్లు, 26 మంది డిపార్టుమెంటు ఆఫీసర్లు నియమించినట్టు భీమశంకర్ రావు తెలిపారు. పోలవరం, అల్లూరి జిల్లాల్లో రెండేసి ఫ్లైయింగ్ స్క్వాడ్లు చేశామన్నారు260 మందిని ఇన్విజిలేటర్లుగా ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షించడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.

## దాన ధర్మ ట్రస్టు పోటీల్లో జడ్డంగి భజన బృందం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రామన్నపాలెం గ్రామంలో ఆదివారం దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్క రోజు భజన పోటీలను నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిధిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీ జీ, అతిధిగా రాట్నాల సూర్య (దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కమిటీ సభ్యులు) హాజరైనట్లు డి.వి.డి. ప్రసాద్ తెలిపారు. ఈపోటీల్లో జడ్డంగి గ్రామం నుండి భజన బృందం పాల్గొన్నారు. జడ్డంగి భజన బృందానికి మెమెంటో, నగదు ప్రోత్సా హాన్ని విజయవాడ వారాహి పీఠం అరుణానంద స్వామీజీ అందజేశారు. ఈకార్యక్రమంలో వారాహి పీఠం అరుణానంద స్వామీజీ, రాట్నాల సూర్య, దానధర్మ ప్రాంతీయ కమిటీ డి.వి.డి. ప్రసాద్, తాము సూరిబాబు, భజన బృందం సుంకర సత్తిబాబు, నక్క గోవింద్, పొన్నాడ సూరిబాబు, మీనవల్లి రాజుబాబు, చిట్రా నూకరాజు, చిట్రా శ్రీను పాల్గొన్నారు.

## ఆధార్ లేక చిన్నారులు విద్యకు దూరం

**గూడెం కొత్త వీధి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)**



